# 'భూత్' బంగ్లా



ఆమెకు ఎంతో ఆశ్చర్యంగా అనిపించింది.

అంత పెద్ద, అందమయిన బంగళా అలా పాడుపడి ఉండటం ఆమెకు ఆశ్చర్యం కలిగించింది.

ఎంతో అందంగా ఉంది బంగళా. కానీ ఎవరూ ఉండక పోవటంతో దుమ్ము కొట్టుకుపోయి, బూజుపట్టి పాడయి పోయినట్టు కనిపిస్తోంది. దుమ్ము ధూళి శుభ్రం చేసి, బూజు దులిపి, శుభ్రంగా కడిగి, రంగులు వేయిస్తే, రాజ భవనంలా ఉంటుంది. సినిమాల్లో చూపించే ధనవంతుల బంగళాలకే మాత్రం తీసిపోదు.

అంతలో ఆమెకో ఆలోచన వచ్చింది.

ఈ బంగళాను కొనేసి, దీన్ని అందంగా తయారుచేసి సినిమా షూటింగులకు రెంటుకియ్యొచ్చు. లేకపోతే, టూరి జం వారికి అద్దెకివ్వచ్చు. బోలెడన్ని డబ్బులు అప్పనంగా వచ్చి పడతాయి.

ఆమె కళ్లముందు సుందరమైన దృశ్యాలు కనబడుతు న్నాయి. బోలెడంత మంది సినిమావాళ్లు తిరుగుతున్నారు. కార్లు, వ్యాన్లు ఇంటిముందు ఆగి ఉన్నాయి. రకరకాల సందడులతో కళకళలాడుతూ కనిపిస్తోంది భవంతి. కుప్ప లు తెప్పలుగా డబ్బు ఆకాశం నుంచి వర్షిస్తున్న దృశ్యం కళ్లముందు కదలాడుతోంది.

ఆమె నెమ్మదిగా భవనం వైపు నడిచింది.

ఆ నిశ్శబ్దంలో ఆమె కాళ్లకింద నలుగుతున్న ఎండుటాకుల శబ్దం భయంకరంగా వినిపిస్తోంది. ఆమె భవనాన్ని సమీపిస్తుంటే గాలి పెద్దగా వీ యటంతో, తుఫాను వచ్చినట్టు ఎండుటాకులన్నీ పెద్ద శబ్దంతో గాల్లోకి ఎగిరాయి.

భవనం గేటు తీస్తుంటే, దాన్ని తీసి చాలా కాలమయింది కాబోలు, అది 'కీచు' మంటూ కేక పెట్టింది. ఆ శబ్దానికి, దొంగత నంగా భవంతి ఆవరణలో దూకి ఆడు కుంటున్న పిల్లలు ఉలిక్కిపడి ఈ వైపు చూశారు. ఆమెని ఇంటి యజమాని అనుకున్నారేమో, పెద్దగా కేకలు పెడుతూ గోడదూకి పారిపోయారు.

నవ్వుకుంది ఆమె. 'పిల్లలు ఇంతే. స్థలం దొరికితే చాలు, ఆడు కొనేందుకు దొంగతనంగా గోడలు దూకుతారు. ఎవరైనా వస్తే బెదిరి పారిపోతారు'. తన చిన్నతనంలో తానెన్నిసార్లు అలా తోటల్లో దొంగతనంగా దూకింది గుర్తుకు తెచ్చుకుని మధురంగా నవ్వుకుంది ఆమె.

**సింగిల్ పేజి కథ**

**శ్రీమాన్ సత్యవాది**

గేటు శబ్దం విని, బంగళా కాపలాదారు కాబోలు, పరుగెత్తుకుంటూ వచ్చాడు. ఆడవాళ్లు, అంత దూరం ఒంటరిగా రాగలరని ఊహించి ఉండడు. అందుకే ఆమెని చూస్తూ బెదిరి షాక్ తిన్నట్టయ్యాడు.

'ఏం తాతా... ఎవరూ లేరా?' నవ్వుతూ అడిగింది. తనని చూసి బెదరాల్సిన అవసరం లేదని ఆ నవ్వు ద్వారా, అతడికి చెప్తోంది ఆమె.

'లేదమ్మా... ఎవ్వరూ ఉండటం లేదు' అతడి గొంతులో వణుకు స్పష్టంగా తెలుస్తోంది.

ఎందుకు తాతా, ఇంత మంచి బంగళాను ఇలా పాడుపెట్టారు? వాళ్లకి ఇంత లోపలకు ఉండటం ఇష్టం లేకపోతే, అమ్మేయవచ్చు గా... చాలా ధర పలుకుతుంది' చనువుగా లోపలకు వచ్చి హాలును చూస్తూ అంది.

అతడు వణుకుతూ ఆమె వెనకే వచ్చాడు 'ఎవ్వరూ కొనటా నికి రావటం లేదమ్మా' అన్నాడు.

బయట కలకలం వినిపిస్తే కిటికీలోంచి తొంగి చూసింది. ఇందాక పారిపోయిన పిల్లలు గోడకవతలి నుంచి తొంగి చూస్తున్నారు. ఆమె కిటికీలోంచి చూడటం గమనించి అరుస్తూ పారిపోయారు.

'పిల్లలు... వాళ్ల కుతూహలం' అంటూ నవ్వింది. 'ఏం తాతా... ఎవ్వరూ ఎందుకని కొనటానికి రావటం లేదు?' అడి గింది.

'ఏం చెప్పాలమ్మా, ఇక్కడ దయ్యం తిరుగుతుందని... ఎవ్వరూ రావటం లేదు. నేను కూడా అప్పుడప్పుడు వచ్చి, చీకటి పడేలోగా వెళ్లిపోతాను' చెప్పాడతడు.

'పిచ్చా, వెర్రా... ఈ కాలంలో ఇంకా దయ్యాలను నమ్మే వారున్నారా? దయ్యం పేరు చెప్పి ఇంత మంచి ఇంటిని ఇలా పాడుపెడతారా? మూర్ఖులు... దయ్యంలేదు, గియ్యంలేదు ఎక్కడుందా దయ్యం... నేను చూస్తాను' హుూంకరించిందామె కోపంగా.

'నువ్వే ఆ దయ్యం తల్లీ' అంటూ ముసలాయన పరుగు లంకించుకున్నాడు.

అతడి వెర్రి భయాన్ని చూస్తూ ఆమె 'మూర్ఖులు' అనుకుంటూ పకపక నవ్వింది. 'దయ్యాల్ని నమ్ముతారు పిచ్చి వాళ్లు' సీలింగ్ నుండి వ్రేలాడుతూ అనుకుంది.

## మార్స్ పై జీవరాశి?

విశ్వంలోని ఇతర గ్రహాలపై జీవరాశుల ఉనికికి సంబంధించి అనేక పరిశోధనలు జరుగుతున్నాయి. వాటిలో ప్రధానమయినవి మాస్ పై జరుగు తున్న పరిశోధనలు. మార్స్ మీద ఉన్న నీరు అతి లవణీయతను కలిగి ఉన్నందున సూక్ష్మ జీవులు మనలేక అంతరించి పోయుంటాయని ఒక జీవశాస్త్రవేత్త అభిప్రాయ పడుతున్నారు. కానీ అంగారకునిపై దిగిన రోబోలు ఈ గ్రహంపై జీవరాశి ఉనికి గురించి ఎటువంటి సమాచారం అందించలేదు.

అయితే డిసెంబర్‌లో అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ 'నాసా' పంపిన స్పిరిట్ అనే రోబో స్వచ్ఛమయిన సిలికాన్ ఆనవాళ్ళ ను అంగారకునిపై కనుగొంది. సిలికాన్ సాధారణంగా సహజ సిద్ధమయిన వేడి నీటి వనరులు, అగ్నిపర్వత విస్ఫోటనం జరిగిన ప్రాంతాలలో సహజ వాయువు లకు ఆస్కారం ఉన్నచోట ఏర్పడుతుంది. భూమి మీద ఇటువంటి ప్రాంతాలలోనే సూక్ష్మ జీవ రాశులను కనుగొన్నారు.



మార్స్ పై స్పిరిట్